# ఏ దేశమేగినా ఎందుకాలిడినా - రచన : రాయప్రోలు



*ఏ దేశమేగినా ఎందుకాలిడినా*

*ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా*

*పొగడరా నీ తల్లి ! భూమి భారతిని*

*నిలుపరా నీ జాతి నిండు గౌరవము.*

**ఏ పూర్వ పుణ్యమో,ఏ యోగబలమో**

**జనియించినాడ వీ స్వర్గఖండమున**

**ఏ మంచి పువ్వులన్  ప్రేమించినావో**

**నినుమోసె నాతల్లి కనక గర్భమున**

*ఏ దేశమేగినా ఎందుకాలిడినా*

*ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా*

*పొగడరా నీ తల్లి ! భూమి భారతిని*

*నిలుపరా నీ జాతి నిండు గౌరవము.*